



# హోల్డేజి - హోల్డేజి

రామనాథాని కాఫీసుపనిలో మనస్సు నిలవటం లేదు. మాటిమాటికి ఆ రోజు ఉదయంజరిగిన సంఘటన వైపుకే లాగుతుంది. అంతు లేని కోపం ముంచుకొస్తుంది. ముంచుకొచ్చిన కోపం వూరికే వుంటేనా? కుతకుత లాడిపోతుంది. దాన్తో వళ్ళంతా భగభగ లాడిపోతుంది!

ఛీ ఛీ ఈ కాలపిల్లలు మరీ పెచ్చుమీరి పోతున్నారు. ఎవర్ని కదిలించి చూడు లవ్వూ, లవ్వూ! జయ - ఈ జయ ఎంత పనేసింది? ఎంత ధైర్యం? నిండా పదిహేడేళ్ళులేని బొట్టికాయ దీనికి ప్రేమా? ప్రేమలేఖలు రాస్తుందా? తన కూతురేనా ఈ పనేసింది? శ్రద్ధగా చదువుకుంటుంది పోనియ్‌లే పాపమని కాలేజిలో చదివిస్తున్నందుకు ఇది చేసే ఘనకార్యమిదా? ఇదా దీనిచదువు?

ఉదయం తనపెన్ను సరిగ్గా రాయకపోతే జయ పెన్ను తీసుకుందామని డ్రాయరు తీశాడు. పెన్ క్లిప్‌కు కాగితంపెట్టి పెన్నును పుస్తకం మధ్యలో పెట్టివుంచింది. ఇలా తీసి చూస్తే ఉత్తరం. ఉత్తరం ఎవరికి రాసిందా అని తీరా చదివిచూస్తే అదొక ప్రేమలేఖ! ఎవడో 'డియర్ క్రిష్ణ!' అట. బ్రూట్. ఆ ఉత్తరాన్ని పట్టుకుని వంటింట్లో కెళ్ళాడు.

"ఏంవోయ్ చూశావా, నీ ముద్దుల కూతురు చేసిన ఘనకార్యం?"

అరిగే రామారావు

"తెల్లారిందా జగడానికి_" దగ్గరలోని పంచదారను గుప్పిట పట్టిన చిన్న కొడుకు నెత్తినొకటి వేస్తూ అంది.

"జగడం కాదే భడవా! నీ కూతురు జయ చేసిన ఘనకార్యం చూశావా?"

"అదే ఏం చేసింది? ఘనకార్య ఘనకార్య మంటారు గాని అసలు విషయం చెప్పరేం?"

"ఎవడో 'డియర్ క్రిష్ణ' అంట వాడికి లవ్ లెటర్ రాసింది. ఇదిగో!" అని ఉత్తరాన్ని జానికమ్మ మొగాన కొట్టాడు

ఆ మాటకు జానికమ్మ నిర్ఘాంతపోయింది. వొంగి కిందపడ్డ వుత్తరాన్ని తీసింది.

"ఏదది?"

"స్నానం చేస్తోంది."

రామనాథం విసురుగా పడగదిలోకి వెళ్ళి మంచం మీద పండుకుని కళ్ళు మూసుకున్నాడు.

చీమిడికారే ముక్కు తుడుచుకోవటమే నిన్న మొన్నటిదాకా తెలియని జయ ఎంత పనిజేసింది? దీని వయస్సుకు దీనికి ప్రేమా? ప్రేమ లేఖలు రాయటమా? దీనికెన్ని గుండెలు! రామనాథం నాయుడి కూతురు ఎవరో బజారువెధవకు "నీవే నా ప్రాణం, నీవు లేందే క్షణమయినా బ్రతకలేను." అని ప్రేమలేఖ రాయటమా?

"ఏయ్ గిరిజా?" అని కేకేశాడు రెండో కూతుర్ను గిరిజ భయంతో బిక్కు బిక్కుమంటూ గదిలోకి వచ్చింది.

"డ్రాయరుమీద నా సిగరెట్టు పెట్టె, అగ్గిపెట్టె వున్నాయి. తీసుకురా!" ఆ పిల్ల మెల్లగా బయటి కెళ్ళింది. పోయిందు ఇది ఈడేరింది. మరిదేం జేస్తుందో?

మరో పావుగంట తర్వాత జానికమ్మ మెల్లగా గదిలో అడుగుపెట్టింది. భర్త మంచం దగ్గరకొచ్చి. "దీని కిదేం పోయేకాల మండీ!" అంటూ ఆ వుత్తరాన్ని పరుపు క్రింద పెట్టింది.

"ఏమంటుంది?"

"ఏమంటుంది! ఎవరో కృష్ణవేణి అనే స్నేహితురాలికి రాశానని బుకాయిస్తోంది."

"చెంపన పెట్టి వెయ్యకపోయావా?"

"ఏమేయనండీ, ఏమనకుండానే ఏడుస్తుంటేనూ?"

కొద్దిసేపు తర్వాత, "ఇంత పనేసింది దేమే?" అన్నాడు మెల్లగా.

"అదే అంటా_"

"నీ శార్ధమంటా_ అస్సలు నిన్ననాలే తప్పుడుదాన! పంపండీ కాలేజీకి, బియ్యే చదువుతుంది అని తెగపోరి దాన్ని కాలేజీకి పంపి ఇంతకాడికి చేశావ్. రెండు జడ లేసుకుని కాలేజీకి వెళ్ళబట్టేగా బరి తెగించి ఇలా ఎవణ్ణో ప్రేమించింది? స్కూల్ ఫైనల్ అవగానే ఇంట్లో కూర్చొని ఏడవ్వే అనంటే ఇంత పనిజేసేది కాదుగా?"

"స్కూల్ ఫైనల్ చేసే నటండీ! ఆ వుత్తరం చదవలా?"

ఆ మాటకు కోపంగా "దాని శార్ధం నీ శార్ధం ఏం చదివించుకున్నారో. పో అవతలికి!" అని కసిరికొట్టాడు.

* * *

ఆ రోజంతా జానికమ్మ మనసు మనసులో లేదు. రోజూ చేసే యింటి పనులు ఎలాగో చేసింది. వంటచేసి భోజనాలు పెట్టి భర్త నాఫీసుకు, పిల్లల్ని స్కూళ్ళకు కాలేజీలకని పంపించింది. తను అన్నం ముందు కూర్చుంది గాని ఒక ముద్దకూడా గొంతు దిగలేదు. చేయి కడుక్కొని లేచి యిల్లు సర్ది గదిలో కెళ్ళి పడుకుంది.

"జయ ఇంత పన్జేసింది!"_ ఇదీ ఆమెను వేధించే ప్రశ్న! ఎలా చేసింది? ఎందుకు చేసింది? ఇవన్నీ దాన్తో బయలుదేరే ప్రశ్నలే. కాని సమాధానాలేవి? ఎవరు చెప్పుతారు? చెప్పవల్సిన జయ బుకాయించి పారేస్తోంది; గట్టిగా అడిగితే ఏడుస్తుంది. ఇంకేం చేయాలి? ఉత్త ఉత్తరాలోనే పోనిచ్చిందా? కొంపదీసి అంతకుమించి ఏమీ జరగలేదు కదా! అమ్మో, అలా జరిగివుంటే ఇంకేమైనా వుందా? గుండెలు గుబగుబలాడాయి.... దీనికెవరి బుద్ధి వచ్చిందో?

జానికమ్మలో చటుక్కున ఒక మెఱపు మెరిసినట్టయింది. 'ఇంకెవరి బుద్ధి_నీ బుద్ధే!' అని తనలోంచి ఎవరో అంటున్నట్లనిపించింది. అలా అనిపించటంతో జానికమ్మ ఆలోచనలు తక్కున ఆగిపోయాయి. తనలో తాను సర్దుకుంది. కొద్దిగా కంగారు పడింది. ఇప్పుడామె ఆలోచనలు ఇంకో రూపాన్ని ధరించాయి; క్రొత్త మలుపు తిరిగాయి.

అవును తన బుద్ధే! ఇంకెవరిబుద్ధివస్తుంది? అయితే తన కూతురు జయకు తన పోలికే వచ్చిందన్న మాట తను మాత్రం తక్కువ తిందా? తనూ ప్రేమ లేఖలు రాసింది. ఇప్పుడంటే ఇరవై సంవత్సరాలు కాపురం జేసి ఆరుగురు బిడ్డల తల్లి అయింది కాబట్టి అవన్నీ మర్చిపోయింది; కూతురు ప్రేమలేఖ రాసిందని తెగ గింజుకుంటోంది.

మొదటే తను రాసిందేమిటి? ఆయన దగ్గర్నుంచి ఎన్ని ఉత్తరాలువచ్చిన తర్వాత ఆఖరికి రాసింది! (జయకూడా అంతేనేమో అనుకోవటం మాత్రం మర్చి పోయింది_) ఈ రోజున ఈయన ఇలా వున్నారు కాని, అబ్బ, ఈయనగారి దగ్గ రెంతుందని?.... అక్కయ్య పెళ్ళికి మగ పెళ్ళివారి తరఫున పెళ్ళికొచ్చారు. మెళ్ళో ఒక కెమేరా తగిలించుకుని రావటమే, పెళ్ళి పందిట్లో అటూ ఇటూ తిరుగుతున్న తనని చూశారు. ఆ చూడటం కూడా ఎలా చూశారని! చుట్టు ప్రక్కల వాళ్ళెవరయినా చూస్తున్నారేమో ననే ధ్యాసవుండేనా మనిషికి. పెళ్ళి మూడ్రోజులు తనని చూపుల్తో వేటాడారు. విడిదియిట్లోనో, లేక డాబా మెట్లదగ్గరో_ ఎక్కడో సరిగ్గా ఇప్పుడు గుర్తులేదు గాని_ తనను తాకుతూ బాగా దగ్గరకొచ్చి, "బలే సెంటే_" అన్నారు. తను విసురుగా వెళ్ళిపోతుంటే, "పెళ్ళికూతురు పెద్దచెల్లెలవు నీవేనా?" అని అన్నారు. తనకు కోపం వచ్చింది. అగి వెనక్కి తిరిగి, "ఏం?" అని ధీమాగా అడిగింది. అలా అడిగేసరికి బిత్తరపోయారు పాపం! "ఎబ్బె ఏమీలేదు_" అని నీళ్ళు నమిలారు.

అంతట్తో వదిలేనా? మళ్ళీ పెళ్ళి పందిట్లో ఎదురుపడ్డారు. పక్కనుండి వెళ్తూ, "ఎన్నో క్లాసు?" అని అడిగారు. పందిట్లో అంతమంది జనంలో ఎంత ధైర్యం? ఎంత తలబిరుసూ అనుకుంది తను. ఆ బిరుసు తలలో ఎంత దురుసుతనముందో ఆ తర్వాత తెలిసింది_ పెళ్ళయిన మూడోనాడల్లే వుంది!

వంతకాడ చిన్నతమ్ముడు రోడ్డుమీద దొడ్డికి కూర్చుంటుంటే తను, వాడి లాగు పట్టుకుని లాంతరు స్తంభం దగ్గర నిలబడి వుంది. పెద్ద పనివున్న వారిలాగా ఆవేపు వచ్చి "అరే ఎవరిదిక్కడ పడేశారు !" అని బిగ్గరగా అంటూ వంగొని క్రిందనుండి ఏదో తీసినట్లు తీసి ఇందని తన చేతిలో ఏదో పెట్టారు. "ఉత్తరంలే, ఉంచు. ఎవరూ చదకుండా చదువుకో. ఆ తర్వాత సమాధానమివ్వాలే — ఫర్వాలేదు" అని మెల్లగా గొణిగారు. ఉత్తరమా ! తనకా ! చేతిలో పెట్టడమా ! ఎన్ని గుండెలూ ? అనుకుంది. అయినా యేం రాశారో చూచి చించి పారేయవచ్చుననే అనుకొని దాన్ని బొడ్లో దోపింది. రాత్రి పదిగంటలవరకు ఆ వుత్తరాన్ని చదవటానికి వీలుపడలేదు. రెండో పంక్తి భోజనాలప్పుడు వక్కపొడి పేకెట్ కోసం అలమర తీసి ప్యాకెట్ వెతుకుతున్నట్లుగా నిలబడి అలమరలో కాగితం మడత విప్పి చదివింది. ఏం రాశారో ఇప్పుడయితే తనకు గుర్తులేదు గాని అప్పుడా ఉత్తరం చదివినప్పుడు తనకు బలే నవ్వూ వచ్చింది. కోపమూ వచ్చింది. ఆనాడు రాసిన ఉత్తరం ఇప్పటికీ తన దగ్గరే వుంది. ఆ వుత్తరంలో ఏం రాశారబ్బా? ఆం. ఇరవై సంవత్సరాల కిందటి సంగతి ఇప్పుడు గుర్తుండి చస్తుందా, పెడ్తుందా !

జానికమ్మ కాసేపు ప్రస్తుతాన్ని మర్చిపోయింది. గతంలోకి ఇరవై సంవత్సరాల వెనక్కి వెళ్ళింది. జానికమ్మల్లా జానకయింది. ఆనాటి ఆ చీటీలో ఏం రాశారో చూడాలనే ఉత్సాహంతో లేచి తన పెట్టె తెరచింది. తన పెళ్ళి బనారస్ చీర మడతల్లో పెట్టిన వుత్తరాల కట్ట బయటికి తీసింది. ఆ కట్టంతా ఆయన రాసిన వుత్తరాలే ! తను పెళ్ళయేవరకు రాసినవన్నీ ఒక కవర్లో పెట్టింది. పెళ్ళి తర్వాత రాసినవన్నీ వేరే కవర్లో పెట్టింది. పెళ్ళికి ముందు రాసినవి మున్పైఅరు వుత్తరాలు. పెళ్ళి తర్వాత రాసినవి నలభై రెండు. జయ పుట్టిన దగ్గర్నుంచీ వుత్తరాలు బంద్ ! ఆ తర్వాత రాసినా అవన్నీ కార్డులే. 'చి॥ సౌ॥ జానకిని చిరాయువులుగా దీవించి వ్రాయునది ..'అని తను పుట్టింటి దగ్గర వున్నప్పుడు రాసినవి. ఫలానా రోజున ఫలానా బండికి రమ్మనో, ఫలానా బండికి తాను వస్తున్నాననో, చంటి దాని జ్వరమెలా వున్నదనో, పాలది పాతిక ఇవ్వాలంటుంది, నీవు వెళ్ళుతూ ఇరవై రెండున్నర ఇవ్వాలన్నావనో రాసినవి. ఆ తర్వాత తర్వాత పిల్లలు పెద్దయిన దగ్గర్నుంచి ఆ కార్డులు కూడా తనపేర రాయటం మానివేశారు, చి॥ జయ అనో, చి॥ మల్లిబాబుఅనో రాసి ఇలా అని మీ అమ్మకు చెప్పు. అలా అని మీ అమ్మకు చెప్పు అని రాస్తారు. అదీ తప్పనిసరయితే !

తన పెట్టెలో ఇన్ని సంవత్సరాలు దాచుకున్న ఆ ఉత్తరాలు జానికమ్మకు ప్రాణప్రదాలు ! జానికమ్మ ఆ ఉత్తరాల కట్టనొక విధిగా చదువుకుంటుంది. ఆ ఉత్తరాలన్నీ చి॥ సౌ॥ జానక్కి రాసినవి కావు. 'ఓ అందాల బొమ్మా !' - 'కుమారి అప్సరస కేర్ ఆఫ్ సుందరలోకం'- 'బాలుజడమ్మాయి!' 'మైడియర్ మంకీ !' 'నా స్వప్నసుందరీ !' 'నా ప్రాణాలకు ప్రాణమా !' 'డియర్ జానీ! - 'నా ప్రియమైన నీకు !' ..... ఇలాటి ప్రేమ సంబోధనలతో రాసిన ఉత్తరాలన్నమాట ! ఈ ఉత్తరాలన్నీ తన కన్యా జీవితాన్ని, పెళ్ళయిన కొత్తలో తాము గడిపిన మధురాతి మధురమైన దినాలను, ఆనాటి తమ ప్రేమలను, విరహాన్ని, ప్రణయకోపాలను, నిశ్చింత బ్రతుకును, ఏ సమస్యా లేని సరదా అయిన రోజులను, ఒకరికోసమొకరి గుండె ధ్వనించిన దినాలను గుర్తుకు తెస్తాయి. అందుకే అవంటే తనకెంత ప్రాణం !

ఆనాటి ప్రేమ ఏనాడేది ? ఏమయిపోయాయి? వయస్సుతోపాటు ప్రేమకూడా ఉడిగిపోతుందా ? సంసారంలో పడి పుట్టిన పిల్లలకు తలాకాస్త పంచిపెట్టే సరికి తరిగిపోయి తమకేమీ మిగలకుండా పోయిందా ? వంట్లోని అందం, వేడి, వయస్సు చల్లబడేటప్పటికి ప్రేమలు కూడా చప్పగా చల్లారి పోయాయా ?.... ఆ రోజుల్లో కూరలో వుప్పెక్కువయినా, కారం తక్కువయినా దగ్గరికితీసుకుని కళ్ళల్లో కళ్ళుపెట్టి, "అమ్మాయిగారు పగటి కలలు కంటూ వంట చేశారా ?" అని ముద్దుగా లాలింపుగా అడిగేవారు. ఆమాటే ఈ రోజున కూడా అనరు ! అట్లా ప్రేమగా దగ్గరకు తీసుకోరేం ! కంచం అవతలకు తోసేసి, "నీ పిండాకూడు లాగా వుంది." "నీ శార్థం లాగా వుంది -" అని చిందులు తొక్కుతా రెందుకని ?... ఏమిటో, ఈ పాడు పిల్లల మూలంగా బతుకులిట్లా అయ్యాయి !

— ఇలా ముసురుకుంటున్న ఆలోచనలను ప్రక్కకు నెట్టి ఆ వుత్తరాల పొత్తిని విప్పింది. ఏడు సంవత్సరాల క్రితం ఎందుకో ఆయన తనని చితకబాదినప్పుడు తలుపు లేసుకుని ఏడుస్తూ వాటిని చదువుకుంది. మళ్ళీ ఈనాడు వాటిని తీసింది. కాసేపు ప్రస్తుతాన్ని మర్చిపోయి ధ్దాదాపు ఇరవై సంవత్సరాల కిందటి ఆ ప్రేమలేఖలను చదువుతూ ఏదో తెలియజెప్పలేని ఆనందాన్ని అనుభవిస్తోంది జానకమ్మ !

★ ★ ★

"అవును, ఆనాటి ప్రేమ లేమయిపోయాయీనాడు ?" కేంటిన్‌లో కూర్చుని కాఫీ త్రాగుతూ అనుకున్నాడు రామనాథం.

తన కూతురు జయ ఎంత పనేసింది ! ఎంత పనేసింది! దీనికెవరి బుద్ధి వచ్చిందో అని ఆవేశ పడుతున్న రామనాథానికి కూడా జానికమ్మకు లాగానే తమ గతం ప్రేమ, ప్రేమలేఖలు, పెళ్ళి - గుర్తు కొస్తుందనీ, వచ్చిందనీ వేరే చెప్పనక్కర్లేదనుకుంటాను ! రామనాథం ఆలోచనలు కూడా పైన మనవిజేసిన జానికమ్మ ఆలోచనల సరళిలో సాగి, పైన చెప్పిన అమాట తనలో అనుకున్నారన్నమాట !

బాగాలేని మనస్సుతో ఆఫీసులో కూర్చుని ఆ ఎదుపని చేయలేకపోయాడు రామనాథం. ఆరోజుకు ఆఫీసరు పర్మిషన్ తీసుకుని ఇంటికి బయలుదేరాడు. నడుస్తోన్న రామనాథం ఆలోచనలు ఇలా నడుస్తోన్నాయి.

పెళ్ళిలో తనా చీటీని అలా జానకి చేతిలో పెట్టినతర్వాత ఏమయినా రిప్లయి వస్తుందేమోనని ఎదురుచూశాడు. కాని ఇవ్వలేదు. అయిదు రోజుల పెళ్ళయిపోయింది. తను తిరిగి తమ ఊరు వచ్చేశాడు. ఊరు తిరిగొచ్చి తనూరుకోలేదు. పెళ్ళిలోనే ఎలాగో జానకి చదువుతున్న స్కూలు అడ్రసు సంపాదించాడు. ఇంటి కొచ్చిన దగ్గర్నుంచీ స్కూలు అడ్రసుకు జానక్కి ఉత్తరాలు

రాయటం మొగలుపెట్టాడు వారం వారం రాసేశాడు. ఎన్నో సంగతులు ఎంతో తియ్యగా రాసేవాడు. కానిఆమెఒక్కదానికీ జవాబు ఇచ్చేదికాదు. తనెందుకనో ఒక నెలరోజుల పాటు వుత్తరమే రాయలేదు. తనదగ్గర్నుంచి ఆ నెలరోజులు ఉత్తరం లేకపోయేసరికి ఎంత ఇదయిపోయిందో పెళ్ళయిన తర్వాత ఒకసారి అదే చెప్పింది. నెల తర్వాత యినెల్లాళ్ళు తనకు జ్వరమొచ్చిందనీ అందు ఉత్తరాలు రాయలేదని గ్యాస్ కొట్టుతు రాశాను. దానికి మూడో నాటికల్లా తఫీమ రిప్లయి వచ్చింది ఏం జ్వరం. ఇప్పు డెల వుంది ? మందులు తీసుకుంటున్నారా? ఆరోగ్యం జాగ్రత్త అని ఇంకేదేదో రాసింది తను ఎగిరి గంతేశాడు. ఆ తర్వాత ఇద్ద మధ్యా ఉత్తరాలు ముమ్మరంగా సాగాయి.

ఈ ప్రేమవ్యవహారం తన బంధువు ద్వా జానకి అక్కకు తెలియటం, ఆ తర్వాత ఇ రికీ పెళ్ళి జరగటం జరిగింది....విజంగా రోజుల్లో జానకెంత అందంగా వుండేదని పెళ్ళయిన తర్వాత ఆషాఢమాసమని అది ఇదని కాపురాని కొచ్చేసరికి ఎట్లా లేదన్నా మూడు నాలుగు నెలలు పట్టింది. ఈ మూ నాలుగు నెలల లోపల గుంటూరుకు విజ వాడకు మధ్యన ఇద్దరూ కలిసి ఉత్తరా వంతెన కట్టారు. జానకి దగ్గర్నుంచి తన ఉత్తరం వచ్చిన రోజున తనకెంతో సం రంగా వుండేది ! జానకి ఉత్తరాలు యెం కమ్మగా తీయగా రాసేదని. దాని ఉత్తరా మంచి 'పొయటిక్ టచ్' వుండేది. ఎ ల్సీతో చదు వాపినా జానక్కి మంచి 'టే' వుంది. తెల్లవారిందంటే జానకి ఉత్త కోసం ఎదురుచూచేవాడు. జానకి దగ్గర్నుం చి వచ్చే ప్రతి ఉత్తరానికీ పోస్టుమాన్‌కు ..ప వలా చొప్పున 'బక్షీస్' ఇచ్చేవాడు. ఉత్త రం రాని రోజున ఆ పోస్టుమాన్ తనకంటే కూ ఎక్కువ దిగులుగా వుండేవాడు.

ఆ రోజులు_ ఆ ప్రేమ_రాత్రి ఏడుకా నే గుంటూరులో అది, విజయవాడలో త గా వాచీలు ముద్దు పెట్టుకోవటం_ ఆ విరహ_ ఆ కొత్తకాపురం_ ఆ సరదాలు_ ఆ చిట్టిపొట్టి కోపాలు_ ప్చ్ ప్చ్_ అన్నీ పోయాయి.

ఈ ఆలోచనల్తో కూతురు జయ మీద కోపం తగ్గుమొగం పట్టింది. ఇప్పుడావిషం గుర్తుకొచ్చినా ప్రొద్దుట వచ్చినంత కోపం రావటంలేదు.

ఇంటికొచ్చే సరికి వీధి తలుపేసివుంది. "అరేయ్ గోపీ !" అని పిలిచాడు. గోపీ వాళ్ళు స్కూలుకు పోయివుంటారని తెలుసు. అయినా; 'జానకీ'! అని పిలవడు. ఇప్పుడే కాదు ఎప్పుడూ అంతే. అలా పిలవా లంటే ఏదో ఇదిగా వుంటుంది. ఇరవై సంవత్సరాల క్రితం అలా పిలిచేవాడు. అసలప్పటి పిలుపే వేరు! 'పోస్ట్' అని ఒనేవా డొకసారి. 'రామ నాథంగారున్నారా అండీ!' అని గొంతు మార్చి తలుపు కొట్టేవాడు. "జానీ!" అనే వాడు ఇప్పుడేమో ఇంట్లో పిల్లలు లేక పోయినా పిల్లల పేరు పెట్టి పిలుస్తాడు.

జానికమ్మ తలుపు తీసింది. వేళకాని వేళలో ఇంటికి తిరిగివచ్చిన భర్తను చూచి ఆశ్చర్యపోయింది. తలనొప్పిగా వుంటే వచ్చానంటూ గదిలో కి వెళ్ళి పండుకున్నాడు. జానికమ్మ అమృతాంజనం తెచ్చి తలకు మర్దన చేస్తూ నిలబడింది. రామనాథం కళ్ళు మూసుకుని ఏదో ఆలోచిస్తున్నాడు.

ఆ నాడలా తన చేతిలో చీటీవి పెట్టిన కొంటె మనిషి ఈయనేనా? కళ్ళు మూసుకుని ఆలోచిస్తున్న భర్తను చూస్తూ అనుకుంది జానికమ్మ.

రామనాథం మనస్సులో ఏదో మథనం జరుగుతోంది. కాసేపు ఆగిన తర్వాత మెల్లగా. "జానకీ!" అని అన్నాడు. ఆ పిలుపుకు ఆశ్చర్యంగా భర్తవంక చూచింది జానికమ్మ. 'జానకీ' అని పెళ్ళయిన మూడు నాల్గేళ్ళ వరకూ ఏం పిలిచారో, అంతే! ఆ తర్వాత ఎప్పుడు పిలిచినా 'ఏయ్' _ 'నిన్నే' - 'ఏమేవ్', - 'ఒసేవ్' అనే పిలిచేవారు.

ఇప్పుడు మెల్లగా ప్రేమగా "జానకీ!" అని పిలవటం జానికమ్మకు వింతగాతోచినా, ప్రస్తుతం తన మనస్సులో తిరిగేఆలోచనలు కల్పించిన వాతావరణంలో అలా పిలవటం సహజమే అనిపించింది!

"ఊఁ" అంది ఎంతో మత్తుగా తీయగా.

"దాన్ని - ఎవర్నీ, ఆ జయని - మెల్లగా కనుక్కో_ ఆ డియర్ క్రిష్ణా ఎవడో ఏమిటో?

* "నీకూ, మీ ఆవిడికి అభిప్రాయ భేదాలెప్పుడూ రావా?"

"ఎందుకు రావూ? వస్తాయి. కాని, ఆసంగతి ఆవిడతో ఎప్పుడూ చెప్పనుగా?"

* "మా ఆయన నిద్రలోకూడా ఏదో మాట్లాడుతూనే వుంటారు."

"నయం కామా? మా ఆయన నిద్రలో ఎప్పుడుచూసినా పకపక నవ్వుతూ వుంటారు."

* "ఏమిటోనయ్యా: పేకాటలో నాకు ఒకరోజు వచ్చిన డబ్బులు కాస్తా ఇంకో రోజు నపోతు న్నాయి."

"అయితే, ఒకరోజు ఆడి, ఇంకోరోజు మానేస్తూ వుండు."

అన్నీ అనుకూలంగా వుంటే ముడి బెట్టేద్దాం. కట్నం గిట్నం బాదరబందీ కూడా వుండదు. ఏమంటావ్?" జానికమ్మకు కూడా అదే రైటనిపించింది.

"అలాగేలేండి -" అంది మెల్లగా.

"మన ప్రేమకు, పెళ్ళికి ఆనాడు మన వాళ్ళే గనుక ఒప్పుకొనివుండకపోతే మనం ఇన్నాళ్ళు ఇంత కాపురం చేసేవాళ్ళమా? ఇంతమంది పిల్లల్ని కనేవాళ్ళమా?"—అనే భావం వాళ్ళిద్దరి మనస్సుల్లోనూ ఆ క్షణం మెదిలింది అందుకనే, తమ కూతు రెవరికో ప్రేమలేఖ రాసినందుకు పొద్దున వచ్చిన కోపం ఇద్దరిలోనూ పూర్తిగా చల్లారిపోయింది. వాళ్ళ గతమే ప్రస్తుతం వాళ్ళ కర్తవ్య మేమిటో బోధించింది.

***